
# జనసాంద్రతలో హైదరాబాద్... లింగ నిష్పత్తిలో నిర్మల్

ఎకానమీ

**ఒక దేశం, ఒక రాష్ట్రం అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, ఆ దేశం ఆ రాష్ట్రంలోని సహజ వనరుల పైనే కాకుండా మానవ వనరులపైన కూడా ఆధార పడి ఉంటుంది. అంటే భౌతిక మూలధనం లాగా మానవ మూలధనం కూడా విలువైనది. కాబట్టి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర జనాభాలో చోటుచేసుకున్న రూపాంతరీకరణను అవగాహన చేసుకుందాం.**




- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 2014, జూన్ 2
- తెలంగాణ రాష్ట్ర వైశాల్యం 1,12,077 చ.కి.మీ
- మానవ వనరులను జనాభా అని కూడా పిలుస్తారు.
- జనాభా అనేది వ్యక్తుల పూర్తి సమూహం
- జనాభా లక్షణాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం డెమోగ్రఫీ
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3,5,003,674
- తెలంగాణ పురుష జనాభా 1,78,11,633(50.31%)
- తెలంగాణ స్త్రీ జనాభా 1,73,92,041 (49.69%)
- తెలంగాణ ట్రాన్స్‌జెండర్లు – 58,264(0.16%)
- తెలంగాణ గ్రామీణ జనాభా 2,13,95,009(61.1%)
- తెలంగాణ పట్టణ జనాభా 1,36,08,665 (38.9%)
- తెలంగాణ ఎస్సీ జనాభా 54,08,800 (15.5%)
- తెలంగాణ ఎస్టీ జనాభా 31,77,940 (9.1%)
- 1961లో తెలంగాణ జనాభా 126,94,581
- 2001లో తెలంగాణ జనాభా 3,09,87,271
- 2011లో తెలంగాణ జనాభా 3,50,03,674
- 2001–11 మధ్య తెలంగాణలో అదనంగా పెరిగిన జనాభా 4,016,403 (భారతదేశం 18.19 కోట్లు)
- 2001–11 మధ్య తెలంగాణ వార్షిక జనాభా వృద్ధి రేటు 1.4 శాతం (భారతదేశం 1.64 శాతం)
- 2001–11 మధ్య తెలంగాణ దశాబ్దపు జనాభా వృద్ధి రేటు 13.58 శాతం (భారతదేశం 17.72%)
- భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం 2.89 శాతం
- భారతతదేశ జనాభాలో తెలంగాణ జనాభా స్థానం 12
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక జనాభా గల జిల్లా హైదరాబాద్ 39,43,323
- అల్ప జనాభా గల జిల్లా ములుగు (2,94,671)

### జనసాంద్రత

- ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంలో నివసించే సగటు జనాభాను జనసాంద్రత అంటారు.
- జనసాంద్రత= మొత్తం జనాభా/ మొత్తం విస్తీర్ణం
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో జనసాంద్రత 312 (భారతదేశం 382)
- 2011 సెన్సస్ ప్రకారం తెలంగాణలో అధిక జనసాంద్రత గల జిల్లా హైదరాబాద్ (18161)
- అల్ప జనసాంద్రత గల జిల్లా ములుగు (71)
- 2011 సెన్సస్ ప్రకారం భారతదేశ జనసాంద్రత 382 ఉంటే తెలంగాణ జనసాంద్రత 312 ఉంది. అంటే జాతీయ జనసాంద్రత కంటే తెలంగాణ జనసాంద్రత తక్కువ

### లింగనిష్పత్తి / స్త్రీ పురుష నిష్పత్తి (Sex Ratio)

- ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను తెలిపేది లింగ నిష్పత్తి
- లింగనిష్పత్తి = స్త్రీల సంఖ్య / పురుషుల సంఖ్య X 1000
- స్త్రీ, పురుష నిష్పత్తినే లింగ నిష్పత్తి అంటారు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ లింగ నిష్పత్తి 988:1000
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక లింగ నిష్పత్తి గల జిల్లా నిర్మల్ (1046)
- అల్ప లింగ నిష్పత్తి గల జిల్లా రంగారెడ్డి (950)
- 1951లో తెలంగాణ లింగ నిష్పత్తి 980 ఉంటే 2001 నాటికి 971కి తగ్గి 2011 నాటికి 988కి పెరిగింది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ లింగనిష్పత్తి 940 ఉంటే తెలంగాణలో 988 ఉంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ లింగ నిష్పత్తి కంటే తెలంగాణ లింగనిష్పత్తి ఎక్కువ
- భారతదేశంలో, రాష్ట్రంలో లింగ నిష్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణం పునరుత్పత్తి వయస్సుల్లోని స్త్రీలలో అధిక మరణాల రేటు, సామాజిక, ఆర్థిక పరమైన కారణాలు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ స్త్రీ, పురుష నిష్పత్తి గ్రామాల్లో 999 ఉంటే పట్టణాల్లో 970 ఉంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ లింగ నిష్పత్తి గ్రామాల్లో కంటే పట్టణాల్లో తక్కువగా ఉంది.

### అక్షరాస్యత (Literacy)

- ఒక వ్యక్తిని అక్షరాస్యుడిగా పరిగణించాలంటే 7సం.లు పైబడినవారు ఏదైనా గుర్తించిన భాషలో చదవడం, రాయడంతోపాటు అర్థం చేసుకునే వారిని అక్షరాస్యులుగా భావిస్తారు.
- అక్షరాస్యత రేటు = 7 సం.లు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన అక్షరాస్యత జనాభా/ 7 సం.లు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన మొత్తం జనాభా X100
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ అక్షరాస్యత 66.54 శాతం
- పురుష అక్షరాస్యత 75.04 శాతం
- స్త్రీల అక్షరాస్యత 57.99 శాతం
- గ్రామీణ అక్షరాస్యత 57.30 శాతం
- పట్టణ అక్షరాస్యత 91.09 శాతం
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక అక్షరాస్యత గల జిల్లా హైదరాబాద్ (83.25%)
- అల్ప అక్షరాస్యత గల జిల్లా జోగులాంబ గద్వాల (49.9%), నారాయణపేట (49.9%)
- 1961లో తెలంగాణ అక్షరాస్యత 17.3 శాతం ఉంటే 2001 నాటికి 58% కి, 2011 నాటికి 66.5% పెరిగింది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత 73.3 శాతం ఉంటే తెలంగాణలో 66.54 శాతం ఉంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే తెలంగాణ అక్షరాస్యత తక్కువ
- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ గ్రామీణ అక్షరాస్యత కంటే పట్టణ అక్షరాస్యత ఎక్కువగా ఉంది.

**జనాభా వృద్ధిరేటు:** ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్ణీత కాలంలో పెరిగిన జనాభా శాతాన్ని జనాభా వృద్ధిరేటు అంటారు.

**వార్షిక జనాభా వృద్ధిరేటు:** ఒక నిర్ణీత ప్రదేశంలో ఒక సంవత్సర కాలంలో పెరిగిన జనాభా శాతాన్ని వార్షిక జనాభా వృద్ధిరేటు అంటారు.

- జనాభావృద్ధిని ఒక సంవత్సరానికి గణిస్తే దాన్ని వార్షిక జనాభా వృద్ధిరేటు అంటారు.

**దశాబ్దపు జనాభా వృద్ధిరేటు:** నిర్ణీత ప్రదేశంలో పది సంవత్సరాల కాలంలో పెరిగిన జనాభా శాతాన్ని దశాబ్దపు జనాభా వృద్ధిరేటు అంటారు.

- జనాభావృద్ధిని పది సంవత్సరాలకు గణిస్తే దాన్ని దశాబ్దపు జనాభా వృద్ధి రేటు అంటారు.
- రెండు కాలల మధ్య జనాభా పెరిగితే అది ధనాత్మక జనాభా వృద్ధి రేటు
- రెండు కాలాల మధ్య జనాభా తగ్గితే అది రుణాత్మక జనాభా వృద్ధిరేటు
- 1961లో తెలంగాణ జనాభా 1,26,94,581 ఉంటే, 2001 నాటికి 3,09,87,271కి చేరింది. 2011 నాటికి 35,003,674కు పెరిగింది.
- 2001–11 మధ్య తెలంగాణ జనాభా 40,16,403(40.2 లక్షలు) మాత్రమే పెరిగింది.
- 1951–61 మధ్య తెలంగాణలో దశాబ్దపు జనాభా వృద్ధిరేటు 16.5శాతం ఉంటే 1991–2001 మధ్య 18.8%, 2001–11 నాటికి 13.6 % తగ్గింది
- 1951 నుంచి 2011 వరకు అంటే గత 60 సం.రాల్లో తెలంగాణలో ఆధిక దశాబ్దపు జనాభా వృద్ధిరేటు 29.3% (1991)
- అల్ప దశాబ్దపు జనాభా వృద్ధి రేటు 13.6% (2011)
- స్థూలంగా తెలంగాణలో దశాబ్దపు జనాభా వృద్ధి రేటు తగ్గుతుంది.
- 1951–61 మధ్య తెలంగాణ వార్షిక జనాభా వృద్ధిరేటు 1.7% ఉంటే, 1991 – 2001 మధ్య కూడా 1.7 శాతం, 2001–11 నాటికి 1.4 శాతం తగ్గింది.
- 1951 నుంచి 2011 వరకు అంటే గత 60 సం.లో తెలంగాణలో అధిక వార్షిక జనాభా వృద్ధిరేటు 2.6 శాతం (1981–91), అల్ప వార్షిక జనాభా వృద్ధిరేటు 1.4% (2001–11)
- స్థూలంగా తెలంగాణలో వార్షిక జనాభా వృద్ధిరేటు తగ్గుతుంది.

## ప్రాక్టీస్ బిట్స్

**1. జనాభా అంటే?**
ఎ) మానవ వనరులు
బి) వ్యక్తుల పూర్తి సమూహం
సి) మానవ వనరుల సమూహం
డి) పైవన్నీ

**2. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా ఎంత?**
ఎ) 3,50,03,674
బి) 3,50,33,674
సి) 2,50,03,764
డి)3,50,03,476

**3. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో గ్రామీణ జనాభా కంటే పట్టణ జనాభా?**
ఎ) ఎక్కువ బి) తక్కువ
సి) దాదాపు సమానం డి) ఏదీ కాదు

**4. 2001–11 మధ్య తెలంగాణలో అదనంగా పెరిగిన జనాభా ఎంత?**
ఎ) 40.0 లక్షలు బి) 40.2 లక్షలు
సి) 50.0 లక్షలు డి) 50.2 లక్షలు

**5. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం?**
ఎ) 2.89 శాతం బి) 2.20 శాతం
సి) 1.8 శాతం డి) 1.4 శాతం

**6. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక జనాభా గల జిల్లా ఏది?**
ఎ) రంగారెడ్డి బి) నిజామాబాద్
సి) హైదరాబాద్ డి) సికింద్రాబాద్

**7. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ జనసాంద్రత కంటే తెలంగాణ జనసాంద్రత?**
ఎ) ఎక్కువ బి) తక్కువ
సి) దాదాపు సమానం డి) ఏదీకాదు

**8. ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీ సంఖ్యను ఏమంటారు?**
ఎ) స్త్రీ, పురుష నిష్పత్తి
బి) లింగ నిష్పత్తి
సి) సెక్స్ రేషియో
డి) పైవన్నీ

**9. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ లింగనిష్పత్తి కంటే తెలంగాణ లింగ నిష్పత్తి?**
ఎ) ఎక్కువ బి) తక్కువ
సి) ఏదీకాదు డి) దాదాపు సమానం

**10. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ అక్షరాస్యత ఎంతశాతం?**
ఎ) 65.45శాతం బి) 66.54 శాతం
సి) 63.45 శాతం డి) 68.76 శాతం

**11. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే రాష్ట్ర అక్షరాస్యత?**
ఎ) ఎక్కువ బి) తక్కువ
సి) దాదాపు సమానం
డి) ఏదీకాదు

**12. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో వార్షిక జనాభా వృద్ధిరేటు ఎంత?**
ఎ) 0.5 శాతం బి) 1.0 శాతం
సి) 1.4 శాతం డి) 2.0 శాతం

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1–డి | 2–ఎ | 3–బి | 4–బి |
| 5–ఎ | 6–సి | 7–బి | 8–డి |
| 9–ఎ | 10–బి | 11–బి | 12–సి |

**పానుగంటి కేశవ రెడ్డి**
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

